క్లుప్తంగా

ఆర్‌ఎంపీలు ప్రథమ చికిత్సకే పరిమితం కావాలి

కామేపల్లి: ఆర్‌ఎంపీలు శక్తికి మించి చికిత్స చేయకుండా ప్రథమ చికిత్సకే పరిమితం కావాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ కళావతిబాయి ఆదేశించారు. మండలంలోని జాస్తిపల్లి, రామకృష్ణాపురంల్లో మెడికల్ షాపులు, ఆర్‌ఎంపీ కేంద్రాలను గురువారం తనిఖీ చేయగా పలు చోట్ల బెడ్లు ఏర్పాటు చేసి చికిత్స తేలడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, ఆరు మెడికల్ షాపులకు తాళాలు వేయించారు. డీపీఓ చందు నాయక్, డాక్టర్ శిరీష, ఉద్యోగులు సుధారాణి, వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం వాసవి క్లబ్ శివాలయం స్ట్రీట్ ఆధ్వర్యాన గురువారం ఖాజీపుర హైస్కూల్లో 80 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ బాధ్యులు కె.రమేష్, రీజినల్ చైర్మన్ ఎం.మోహన్‌దాస్, జోన్ చైర్మన్ శ్రీహరి, క్లబ్ అధ్యక్షుడు కె.భద్రయ్య, క్లబ్ కార్యదర్శి వల్లాల యుగంధర్, కోశాధికారి పుల్లారావు, టి.ధనంజయ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కూసుమంచి: మండలంలోని నాయకన్‌గూడెం గ్రామానికి చెందిన చిలకబత్తిన శేషయ్య ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతిచెందగా.. అతడి కుటుంబానికి 1989–90 బ్యాచ్ స్నేహితులు అండగా నిలిచారు. మృతుడి కుమార్తె చదువు నిమిత్తం రూ.56,616లను సేకరించి గురువారం అతడి భార్య చంద్రకళకు అందజేసి భరోసా కల్పించారు. కార్యక్రమంలో సంపత్ భట్టార్, కాసాని సైదులు, కందిబండ శ్రీధర్, ఉసిరికపల్లి వాసూ, అప్పారావు, వీరన్న, గౌస్, జోగయ్యచారి, పాపారావు, ఉపేంద్రమ్మ, లలిత, జయశ్రీ, ఉమా పాల్గొన్నారు.

నీట్ ర్యాంకర్‌కు చేయూత

ఖమ్మంరూరల్: ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి పెదతండాకు చెందిన నిరుపేద విద్యార్థి లకావత్ చరణ్‌సింగ్ నీట్ 1,114 ర్యాంక్ సాధించాడు. ఈమేరకు కాంగ్రెస్ నాయకుడు ధరావత్ రాంమూర్తినాయక్ – భారతి దంపతులు గురువారం ఆయనను సన్మానించి ఆర్థికసాయం అందజేశారు. ఈకార్యక్రమంలో మద్ది మల్లారెడ్డి, పంతులునాయక్, వీరభద్రం పాల్గొన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

కామేపల్లి: మండలంలోని కొత్తలింగాల శ్రీ కోటమైసమ్మతల్లి దేవాలయం హుండీ ఆదాయాన్ని గురువారం ఖమ్మం విభాగం దేవాదాయశాఖ పరిశీలకుడు అనిల్‌కుమార్ ఆధ్వర్యాన లెక్కించగా.. మొత్తం రూ.30,935 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. కార్యనిర్వాహణాధికారి నల్లమోతు శేషయ్య, పూజారి బాచిమంచి పుల్లయ్యశర్మ, వరప్రసాద్, తోటకూరి సత్యమయ్య, శ్రీనివాసరావు, మోహన్‌రావు పాల్గొన్నారు.

హెచ్‌టీ వినియోగదారుల సమస్యలు పరిష్కరిస్తాం



మాట్లాడుతున్న ఎస్‌ఈ శ్రీనివాసాచారి

ఖమ్మంవ్యవసాయం: హెచ్‌టీ(హైటెన్షన్) విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరిస్తామని ఖమ్మం విద్యుత్ సర్కిల్ ఎస్‌ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారి తెలిపారు. గురువారం స్థానిక విద్యుత్ గెస్ట్‌హౌస్‌లో హెచ్‌టీ విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీఏఆర్‌హెచ్(కిలో వోల్ట్ యాంపియర్ రియాక్టివ్ హవర్) బిల్లింగ్‌పై ఏడీఈ బాలాజీ వివరించారు. ఈ సదస్సులో ఎస్‌ఏఓ శ్రీధర్, డీఈలు నంబూరి రామారావు, సీహెచ్.నాగేశ్వరరావు, గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులు వెంకటరెడ్డి, పారా నాగేశ్వరరావు, నవభారత్ ఎనర్జీ లిమిటెడ్, మాధారం డోలమైట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నిరాహార దీక్ష

కామేపల్లి: కామేపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట జాస్తిపల్లి గ్రామానికి చెందిన అంబడిపూడి పద్మ గురువారం నిరాహార దీక్ష చేపట్టింది. తన తండ్రి సత్యం 15 ఎకరాల భూమిని ముగ్గురు బిడ్డలకు పసుపు–కుంకుమ కింద ఇచ్చాడని, అట్టి భూమిని తన సోదరుడు తనకు తెలియకుండా ఇతరులకు విక్రయించాడని, మరి కొంత భూమిని తన స్వాధీనంలో ఉంచుకుని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించింది. రెండేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని వాపోయింది. ఈ విషయమై తహసీల్దార్ సుధాకర్‌ను వివరణగా కోరగా ఇప్పటివరకు తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని, విచారణ చేపడతామన్నారు.

మెనూ తప్పక పాటించాలి

ఖమ్మంఅర్బన్: ప్రభుత్వ మెనూ ప్రకారమే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని ఎంఈఓ శైలజలక్ష్మి పేర్కొన్నారు. గురువారం నగరంలోని 1వడివిజన్ కైకొండాయిగూడెం ప్రభుత్వ పాఠశాలలో భోజనతీరును పరిశీలించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. వంట నిర్వాహకులకు తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నా లేనట్టే..!

పనిచేయని నిఘా నేత్రాలు

- ఏడాది కాలంగా నేలచూపులే..
- నేరాలను గుర్తించేందుకు అవస్థలు
- నగరంలో పెరిగిన అభద్రత
- పట్టించుకోని కమాండ్ కంట్రోల్ సిబ్బంది

ఖమ్మంక్రైం: నగరంలో లక్షలాది రూపాయలతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిద్రపోతున్నాయి. దాదాపు ఏడాది నుంచి ఒకటి అరా తప్ప మిగతావన్నీ పనిచేయడం లేవు. కమాండ్ కంట్రోల్‌లో సిబ్బంది ఖాళీగా ఉంటున్నా.. వీటి నిర్వహణను పట్టించుకోకపోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

నేరాల నియంత్రణకు..

దినాదినాభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరంలో ట్రాఫిక్ సమస్యలతో పాటు నేరాల కట్టడికి ఐదారేళ్ల క్రితం పోలీస్, మున్సిపాలిటీ ఆధ్వర్యాన సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నుంచి నాణ్యత, అడ్వాన్స్ కలిగిన సీసీ కెమెరాలను తెప్పించి అన్ని ప్రధాన కూడళ్లల్లో అమర్చారు. వీటి ద్వారా ఎంతోమంది అంతర్రాష్ట్ర, జిల్లా నేరగాళ్ల ఉనికిని పసిగట్టి పోలీసులు అరెస్ట్ చేసిన సందర్భాలు ఉన్నాయి. అంతేకాక హత్యలు, ఇతర నేరాలకు పాల్పడిన వారిని పట్టుకోవడంలోనూ, ఎన్నికలు, వీఐపీల బందోబస్తు, చివరకు పోటీ పరీక్షల నిర్వహణలో సైతం ఇవి ఎంతో ఉపయోగపడ్డాయి.

ఖాళీగా సిబ్బంది..

మ్మం నగరంతో పాటు కమిషనరేట్ అంతా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పర్యవేక్షించటానికి ప్రకాశ్‌నగర్‌లోని కమిషనరేట్ కార్యాలయం కమాండ్ కంట్రోల్‌లో పనిచేస్తున్న సిబ్బంది ఖాళీగా కూర్చుంటున్నారే తప్ప పనిచేయడం లేదని స్పష్టంగా కన్పిస్తోంది. వందల సంఖ్యలో ఉన్న కెమెరాలు కాస్త పదుల సంఖ్యలో పనిచేస్తుండడంతో వారికి పనిలేకుండా పోయిందని చెప్పొచ్చు.

పాడవుతున్న సామగ్రి..

హైదరాబాద్ స్థాయిలో కమాండ్ కంట్రోల్‌ను తీర్చిదిద్దడానికి రెండేళ్ల క్రితం 20కి పైగా కంప్యూటర్లు, ఇతర సామగ్రి తెప్పించారు. ఒక్కో కంప్యూటర్ వద్ద ఒక కానిస్టేబుల్‌కు శిక్షణ ఇచ్చి పర్యవేక్షించేందుకు ప్రతిపాదనలు సైతం సిద్ధం చేశారు. దీంతో జిల్లా మొత్తం దాదాపు అన్ని పోలీస్ స్టేషన్లు కమాండ్‌కంట్రోల్‌కు అనుసంధానం చేసి ఉంచాలని నిర్ణయించారు. కాని అది కాస్తా అటకెక్కడంతో సామగ్రి అంతా స్టోర్ రూమ్‌లో దుమ్ము, ధూళితో నిండిపోయింది.

నిర్వహణ ఖర్చులు భరించలేక..

సీసీ కెమోరాలకు సంబంధించి మెయింటెన్స్ ఖర్చులు ప్రభుత్వం నుంచి ప్రతి నెలా వస్తుంటాయి. వాటితో రిపేర్లు చేయిస్తుంటారు. ఈ వ్యవస్థను ఓ కాంట్రాక్టర్‌కు అప్పగించగా.. గత రెండేళ్లకు పైగా మెయింటెన్స్ ఖర్చులు రాకపోవడంతోకాంట్రాక్టర్ సైతం చేతులెత్తేశాడు. దీంతో రిపేర్ వస్తే పట్టించుకునే దిక్కే లేక ట్రాఫిక్ సిగ్నల్స్ పాయింట్ల వద్ద ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలకు జరిమానాలు విధించే పరిస్థితి లేకుండా పోయిందని ట్రాఫిక్ సిబ్బంది చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రధాన కూడళ్లల్లోని సీసీ కెమెరాలకు మరమ్మతులు చేపట్టాలని పోలీస్‌సిబ్బందిని ప్రజలు కోరుతున్నారు.



ఖమ్మం కాల్వొడ్డు సమీపాన పనిచేయని సీసీలు

అంతుచిక్కని ఆచూకీ..

నగరంలోని అన్ని ప్రధాన కూడళ్లు, శివారు ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో ఇటీవల జరుగుతున్న దొంగతనాలను పోలీసులు గుర్తించలేకపోతున్నారు. ముఖ్యంగా ఖమ్మంలో ద్విచక్రవాహనాల దొంగతనాలు ఎక్కువగా జరుగుతుండడంతో దొంగిలించబడిన వాహనాలను తీసుకుని ఎటు వెళ్తున్నారో గుర్తించడానికి ఇబ్బందులు పడుతున్నారు.

ట్రేడ్ లైసెన్సులు మంజూరు చేయాలి



సమావేశంలో పాల్గొన్న మేయర్ నీరజ

ఖమ్మంమయూరిసెంటర్: నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న అన్ని వ్యాపార సంస్థలకు ట్రేడ్‌లైసెన్సులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని జవాన్లు, వార్డు ఆఫీసర్లను మేయర్ పునుకొల్లు నీరజ ఆదేశించారు. గురువారం కేఎంసీలోని తన చాంబర్‌లో నిర్వహించని సమీక్షలో ఆమె మాట్లాడారు. ట్రేడ్ లైసెన్సుల సర్వే, నమోదు, మంజూరు ప్రక్రియ వేగవంతం చేయడానికి, వార్డు ఆఫీసర్లకు ప్రత్యేకంగా టాబ్స్ అందజేసినట్లు తెలిపారు.

సమాచారం

నేడు విద్యుత్ అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: నగరంలోని గాంధీ చౌక్ విద్యుత్ సబ్ స్టేషన్ గుట్టల బజార్ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్లకు ఆటంకంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్–1 ఏఈ క్రాంతిసింహ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు గాంధీ చౌక్ రైల్వే స్టేషన్ రోడ్డు, సుందర్ థియేటర్ లైన్, ఆంధ్రా బ్యాంకు ఏరియా, మోహన్ రోడ్, వాసవీనగర్, జహీర్‌పురతండ, కిన్నెరసాని థియేటర్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

అవగాహన సదస్సు..

ఖమ్మం సహకారనగర్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉద్యోగ ఆధారిత ప్రోత్సాహక పథకం(ఈఎల్ఐ)పై ఉద్యోగులకు నేడు (శుక్రవారం) నగరంలోని గాంధీ చౌక్ డీసీసీ బ్యాంక్‌లో సాయంత్రం చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యాన అవగాహన కల్పించనున్నట్లు ఈపీఎఫ్ఓ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కె.సునీల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులకు వరంగల్ రీజినల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ వై.డీ.శ్రీనివాస్ పాల్గొంటారన్నారు.

13 నుంచి ఎన్‌ఏపీఈ రాష్ట్ర మహాసభలు

ఖమ్మంగాంధీచౌక్: నేషనల్ అసోసియేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయీస్(ఎన్ఏపీఈ) గ్రూప్–సీ 5వ ద్వైవార్షిక రాష్ట్ర మహాసభలను ఈ నెల 13, 14, 15 తేదీల్లో భద్రాచలంలో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ సర్కిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పమ్మి వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం ఖమ్మం తపాలా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. తపాలా ఉద్యోగుల సమస్యలపై మహాసభల్లో ప్రతినిధి వర్గం చర్చించనుందని తెలిపారు. అనంతరం మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. సంఘం డివిజన్ కార్యదర్శి బి.హుస్సేన్, బి.వీరన్న, సీహెచ్ఎస్‌వీబీ కుమార్, నాగార్జునరెడ్డి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

15న బీసీల ధర్నా..



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15న ఇందిరా పార్క్ దగ్గర నిర్వహించే బీసీ ల మహా ధర్నాను జయప్రదం చేయాలని బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో బీసీపీఎఫ్, బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యాన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడిల కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్‌లు మాట్లాడారు. అనంతరం దీనికి సంబంధించిన పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర నాయకులు గడీల కుమార్ గౌడ్, ప్రణీల్ చందర్, సుర్వి యాదయ్య గౌడ్, దేవి రవీందర్, సుప్ప ప్రకాష్, వల్లూరి వీరేష్, నవీన్, సాగర్, రాజేష్, మేకల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు



బీసీ హాస్టల్‌లో ఆహారాన్ని పరిశీలిస్తున్న డీఏఓ పుల్లయ్య

తిరుమలాయపాలెం/కామేపల్లి: ఆయిల్‌పామ్ సాగుతో రైతులు కచ్చితమైన లాభాలు పొందొచ్చని జిల్లా వ్యవసాయాధికారి ధనసిరి పుల్లయ్య తెలిపారు. తిరుమలాయపాలెం మండలంలోని మేడిదపల్లి, ఏలువారిగూడెంలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సుల్లో ఆయన మాట్లాడారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ఇస్తున్న పోత్సాహకాలు, వచ్చే లాభాలను వివరించారు. ఏఓ నారెడ్డి సీతారాంరెడ్డి, పాలేరు డివిజన్ ఉద్యాన అధికారి అపర్ణ పాల్గొన్నారు. అనంతరం డీఏఓ మండల కేంద్రంలోని బీసీ బాలికలు, ఎస్టీ బాలుర హాస్టళ్లను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన మెనూను పరిశీలించడంతో పాటు బోధనపై ఆరాతీశారు. ఎంపీడీఓ షేక్ సిలార్ సాహెబ్, వార్డెన్లు పాల్గొన్నారు. అలాగే కామేపల్లి మండలం ముచ్చర్ల రైతువేదికలో రైతు సదస్సు నిర్వహించి రైతులకు ఉద్యాన పంటల సాగు విధానం, లాభాలు, ఇతర ప్రయోజనాలను, ప్రభుత్వ రాయితీలను ఉద్యాన అధికారి ఆకుల వేణు వివరించారు. ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

మత్స్యరైతుల దినోత్సవ వేడుకలు



చేపలతో మత్స్య రైతులు

కూసుమంచి/ఖమ్మంవ్యవసాయం: జాతీయ మత్స్య రైతుల దినోత్సవ వేడుకలను గురువారం పాలేరులోని మత్స్య పరిశోధనా కేంద్రంలో, ఖమ్మం కలెక్టరేట్‌లో జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.శ్యాంప్రసాద్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. మత్స్య రంగాన్ని అభివృద్ధి పరచడంలో రైతుల పాత్ర కీలకమన్నారు. మత్స్యరంగ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ఆధునిక పద్ధతులు అవలంబించాలని, మత్స్య సంపదను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, మత్స్య పరిశోధకుడు అరుణ్ కొండూరి పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ బకాయిలు చెల్లించాలని ధర్నా

ఖమ్మంమయూరిసెంటర్: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం కలెక్టరేట్ వద్ద విద్యార్థులతో కలిసి నాయకులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల కాక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నందున ప్రభుత్వం స్పందించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్, నాయకులు వి.రాజు, డి.వెంకటేష్, వరుణ్, హరీష్, మణికంత, వినోద్, సుశాంత్, సాయికుమార్, ప్రేమ్‌కుమార్, సుకన్య, ప్రవళిక, భాను, త్రినాథ్, మనోజ్, కార్తీక్, నవీన్, సాత్విక, శ్రీలత, నవ్య,భవాని, రమ్య తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

అడ్డదిడ్డంగా స్తంభాలు..

ఇక్కడి విద్యుత్ స్తంభాలతో అవసరం లేదు.. విద్యుత్ సరఫరా జరగడం లేదు.. అయినా విద్యుత్‌శాఖ అధికారులు నిర్లక్ష్యంతో వాటిని నడిరోడ్డుపై అడ్డంగా వదిలేశారు. గోపాలపురంలోని పవర్ గ్రిడ్‌కు విద్యుత్ సరఫరా కోసం నగరంలోని 7వ డివిజన్ శ్రీకృష్ణనగర్ రోడ్డుపై విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ పవర్‌గ్రిడ్ పని జరగకపోయినా రోడ్డుపై అడ్డదిడ్డంగా పడేశారు. వీటి తొలగింపుపై విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని, తమకు ఇబ్బందిగా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

– స్టాఫ్ ఫొటోగ్రాఫర్



సంక్షిప్తంగా..

దంపింగ్ యార్డ్ పనులపై ఆరా

ఖమ్మంమయూరిసెంటర్: దానవాయిగూడెం డంపింగ్ యార్డ్‌ను కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య గురువారం సందర్శించి బయోమైనింగ్ కార్యకలాపాలను నేరుగా జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. సుస్థిర ఘనవ్యర్థాలు నిర్వహణలో భాగంగా సీడీఎంఏ లైవ్ జూమ్ సమావేశంలో పాల్గొని, స్థలంలో జరుగుతున్న బయోమైనింగ్ కార్యకలాపాలను వివరించారు. వాకీటాకీ వంటి సాంకేతిక పరికరాలతో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు వీలుంటుందన్నారు.

ఎంపీ నివాళి

ఖమ్మంరూరల్: మండలంలోని మంగళగూడెంకు చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు కొప్పుల చంద్రశేఖర్ పెద్దమ్మ కొప్పుల కమలమ్మ ఇటీవల మృతి చెందగా.. గురువారం జరిగిన ఆమె దశదిన కర్మలో ఎంపీ రఘురాంరెడ్డి పాల్గొని నివాళులర్పించారు. ఆయన వెంట మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్‌బాబు, కాంగ్రెస్ నాయకులు మద్ది మల్లారెడ్డి, కన్నేటి నర్సింహారావు, వీరారెడ్డి, బోడా నాయక్, పాపానాయక్, తమ్మినేని నవీన్, వీరెల్లి ప్రసాద్ ఉన్నారు.

అన్నపై తమ్ముడి దాడి..

రఘునాథపాలెం: మండలంలోని బద్యాతండాలో అన్నపై తమ్ముడు దాడి ఘటనపై గురువారం కేసు నమోదు చేసినట్లు రఘునాథపాలెం సీఐ ఉస్మాన్ షరీఫ్ తెలిపారు. సీఐ కథన ప్రకారం.. బద్యాతండాకు చెందిన బి.బద్యా తన భార్యతో ఘర్షణ పడుతుండడంతో ఘర్షణను నివారించే క్రమంలో అన్న మత్రుపై దాడి చేసి గాయపరిచాడు. ఈమేరకు మత్రు కుమారుడు రమేష్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

ఖమ్మం అర్బన్: ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే పీఆర్టీయూ లక్ష్యమని మాజీ జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం పీఆర్టీయూ ఖమ్మం అర్బన్ మండల శాఖ ఆధ్వర్యాన నిర్వహించిన సభ్యత్వ నమోదు, సమస్యల సేకరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పలు పాఠశాలలను సందర్శించి సమస్యలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించడంతో పాటు పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని కోరారు.అర్బన్ మండల అధ్యక్షుడు గుడిపూడి శ్రీనివాసరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కేవీ రమణ, మండల ప్రధాన కార్యదర్శి రవికిరణ్, జిల్లా ఉపాధ్యక్షురాలు సుజాత, రామకృష్ణ, అచ్యుత్, మురళీకృష్ణ, రంగారావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఆప్ నాయకుడి ముందస్తు అరెస్ట్

నేలకొండపల్లి: ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యాన చేపట్టిన చలో సెక్రటేరియట్ ముట్టడికి వెళ్లకుండా స్థానిక పోలీసులు ఆ పార్టీ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు పసుమర్తి శ్రీనివాస్‌ను ముందస్తు అరెస్ట్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతినికి, ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టేందుకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.

మున్నూరు కాపులను నిర్లక్ష్యం చేయొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న గుండాల కృష్ణ

ఖమ్మం మామిళ్లగూడెం: మున్నూరు కాపులను నిర్లక్ష్యం చేస్తే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకుడు గుండాల క్రిష్ణ అన్నారు. గురువారం సంఘ 27వ డివిజన్ నూతన కమిటీ ఆధ్వర్యాన ఖమ్మం శ్రీనివాసనగర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని కోరారు. సీనియర్ నాయకుడు కొత్తా సీతారాములు మాట్లాడుతూ.. మున్నూరు కాపులకు సముచిత స్థానం కల్పించిన వారికే తమ మద్దతు ఉంటుందన్నారు. సంఘ నాయకులు మెంతుల శ్రీశైలం, మలిశెట్టి వెంకటేశ్వర్లు, కనకం జనార్దన్, యర్రా అప్పారావు, తోట వీరభద్రం, మాటేటి రవి, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మూగల శ్రీనివాస్, వాకా నవీన్, కోశాధికారి బండారు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్‌తో ఎరువుల పిచికారీపై అవగాహన

కూసుమంచి: డ్రోన్‌తో నానో యూరియా పిచికారీపై గురువారం వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కల్పించారు. మండలంలోని గురువాయిగూడెంలో పత్తి చేలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించగా.. ఏడీఏ సరిత పాల్గొని మాట్లాడారు. సంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా వినియోగించడం వలన మొక్కలకు నేరుగా నత్రజని అంది లాభాలు చేకూరతాయ న్నారు. ఏఓ వాణి, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

అక్రమ మట్టి తోలకాలు అరికట్టాలి

కూసుమంచి: కూసుమంచిలోని గంగాదేవి చెరువులో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో రాత్రిళ్లు కొందరు జేసీబీలతో అక్రమంగా మట్టిని తవ్వి తరలిస్తున్నారని, తవ్వకాలను అరికట్టాలని గురువారం బీజేపీ నాయకులు ఇరిగేషన్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. పార్టీ మండల అధ్యక్షురాలు పుణ్యవతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గడ్డం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మట్టి దందాను అరికట్టి చెరువును కాపాడాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు వీరన్న, శంకర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో ఇంటి పన్నుల మదింపు

ఖమ్మంరూరల్: ఏదులాపురం మున్సిపాలిటీలో పన్నులను మదించి గెజిట్ విడుదల చేశామని కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు. గతంలో గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు మూలధనంపై నివాస గృహాలకు 0.12శాతం, వ్యాపార సముదాయం, ఇళ్లు కలిసి ఉన్న భవనాలకు 0.16శాతం పన్ను ఉండేదని వెల్లడించారు. ఇప్పుడు నివాస గృహాలకు 0.12శాతం పన్నునే కొనసాగిస్తూ, వ్యాపార సముదాయం, ఇళ్లు కలిసి ఉన్న భవనాలకు 0.25శాతం, ఖాళీ ప్లాట్లకు 0.05శాతం పన్ను వసూలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు అందజేత



చింతగుర్తి ఇంటి శంకుస్థాపనలో చైర్మన్

రఘునాథపాలెం: మండలంలోని చింతగుర్తి పంచాయతీలో 35 మంది లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు గురువారం పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ తమ్మినేని నాగేశ్వరరావు, కొత్త కొమరయ్య, సీతారామయ్యలతో పాటు వాంకుడోతు దీప్ల, వెంకటేశ్వర్లు, రఘురాం పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి..

మండలంలోని బూడిదంపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ ఎంపీడీఓ అశోక్‌కుమార్‌కు గ్రామస్తులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ఎంపీడీఓ స్పందిస్తూ ప్రజాపాలనలో దరఖాస్తు చేసిన వారి పేరు, ఆధార్ నంబర్ నమోదు చేసి గ్రామ కార్యదర్శికి అందజేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో తుమ్మలపల్లి మోహన్‌రావు, సింగి రమేష్, కొత్తపల్లి వీరభద్రం, బొమ్మగాని రమేష్, మంద రామకృష్ణ, దేశాయి లక్ష్మయ్య, రాచబంటి రవి, షేక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి

గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని సాయి మందిరాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ చేశారు. కాగా, తల్లిదండ్రుల తరువాత గురువులే మార్గదర్శకులు అని పలు పార్టీల ఆధ్వర్యాన విద్యాలయాల్లో ఉపాధ్యాయులను సన్మానించారు.

– సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంగాంధీచౌక్: గాంధీచౌక్ సాయి మందిరంలో ఎంపీ వద్దిరాజును సత్కరిస్తున్న చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు



ఖమ్మంఅర్బన్: బాబా ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



శ్రీకృష్ణసాయి ఆశ్రమంలో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ రామారావు దంపతులు



ఖమ్మంరూరల్: పోలేపల్లిలో సాయిబాబాకు పూజలు చేస్తున్న భక్తులు



ఖమ్మంగాంధీచౌక్: విజయ్‌నగర్ కాలనీ శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో అన్నదాన కార్యక్రమం



నేలకొండపల్లిలో గురువును సన్మానిస్తున్న బీజేపీ నాయకులు



కామేపల్లి: పండితాపురం సాయిబాబా ఆలయంలో పూజలో పాల్గొన్న భక్తులు



ఖమ్మం మామిళ్లగూడెం: పార్టీ కార్యాలయంలో గురువులను సన్మానించిన బీజేపీ నేతలు